# "వీక్షణం" సాహితీ గవాక్షం 12వ వార్షికోత్సవ సమీక్ష-
# - "కవి శ్రేష్ఠ" కె వి యస్ గౌరీపతి శాస్త్రి (వీరవతి)

వీక్షణం 12వ వార్షికోత్సవం అటు కాలిఫోర్నియాలోనూ, ఇటు అంతర్జాలంలోనూ సెప్టెంబరు 14, 20, 21వ తేదీల్లో అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా అమెరికాలోని ప్రముఖ కథారచయిత, భాషా నిపుణులు, వేమూరి నిఘంటు నిర్మాణ కర్త డా||వేమూరి వేంకటేశ్వరరావు గారికి వీక్షణం "జీవన సాఫల్య పురస్కారాన్ని" అందజేసి ఘనంగా సత్కరించింది.




సెప్టెంబరు 14, 2024 తేదీన కాలిఫోర్నియాలోని ప్లెసంటన్ నగరంలో జరిగిన వీక్షణం 12 వ వార్షికోత్సవాన్ని వీక్షణం వ్యవస్థాపక అధ్యక్షురాలు డా.కె.గీత గారు నిర్వహించారు. ముందుగా ఈ వార్షికోత్సవ సందర్భంగా డా||వేమూరి వేంకటేశ్వరరావు గారికి వీక్షణం "జీవన సాఫల్య పురస్కారాన్ని" అందజేసి ఘనంగా సత్కరించింది. ఈ సన్మాన

కార్యక్రమం తరువాత వీక్షణం 12 వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికల ఆవిష్కరణలు శ్రీ కిరణ్ ప్రభ, శ్రీమతి కాంతి పాతూరి, డా .కె.గీత, శ్రీ వేణు ఆసూరి, శ్రీ తల్లాప్రగడ రావు, శ్రీ శ్రీధర్ రెడ్డిగార్ల చేతుల మీదుగా జరిగాయి. ముఖ్య అతిథిగా శ్రీ దేవినేని



మధుసూదనరావు విచ్చేసి "తెలుగు– ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్" అనే అంశంమీద ప్రసంగించారు. తరువాత శ్రీ తల్లాప్రగడ రావు గారి నిర్వహణలో జరిగిన కవిసమ్మేళనం యువకవి శ్రీ ఆది

మోపినేని కవిత్వగానంతో ప్రారంభమైంది. స్థానిక ప్రముఖ కవులు డా.కె.గీత, శ్రీమతి షంషాద్, శ్రీ శ్రీధర్ రెడ్డి మొ.న వారు ఈ కవిసమ్మేళనంలో పాల్గొన్నారు.

తరువాత శ్రీమతి శారద కాశీవఝల ఆధ్వర్యంలో జరిగిన

ఇష్టాగోష్టిలో శ్రీ కిరణ్ ప్రభ, శ్రీ వేణు ఆసూరి, శ్రీ చిమటా శ్రీనివాస్, శ్రీ ప్రసాదరావు గోగినేని, శ్రీమతి ఉదయలక్ష్మి, శ్రీ గాంధీ ప్రసాద్, శ్రీ సత్యనారాయణ ప్రసాద్, శ్రీ వేమూరి శ్రీరామ్, శ్రీమతి జయశ్రీ మొ.నవారు పాల్గొన్నారు. ఆద్యంతం ఆసక్తిదాయకంగా జరిగిన ఈ సమావేశంలో కాలిఫోర్నియా స్థానిక కవులు, రచయితలు, సాహిత్యాభిలాషులు పాల్గొని సభను విజయవంతం చేసారు.

సెప్టెంబరు 20/21, 2024 తేదీలలో వీక్షణం 12 వ వార్షికోత్సవం అంతర్జాలంలో అట్టహాసంగా జరిగింది. అప్పుడే పురుడుపోసుకున్న పసికందు, ఈ ప్రపంచాన్ని ఇంతలా వీక్షిస్తూ, అప్పుడే ఇంత ఎదిగిపోయిందా, అన్నట్లు ప్రాక్ పశ్చిమాలను ఏకంచేస్తూ, కవితా వసంత కోకిల మధుర గానాలతో, డా. కె. గీతామాధవి సారధ్యంలో, గుండ్లపల్లి రాజేంద్ర ప్రసాద్ ముఖ్యఅతిథిగా, కందుకూరి శ్రీరాములు, వక్కలంక సీతారామారావు(వసీరా) గార్ల ఆత్మీయ పలుకులతో, శ్రీసుధ కొలచన అద్భుత సమీక్షలతో అత్యంత ఉల్లాసంగా, ఉత్సాహంగా,
ఉభయ సంధ్యల నడుమ సెప్టెంబరు 20/21 2024 తేదీన ప్రారంభం అయ్యింది, ప్రపంచ వీక్షణతో "వీక్షణం" (కాలిఫోర్నియా) అంతర్జాతీయ, 12వ వార్షికోత్సవ సాహితీ సమావేశం.

చిన్నతనం నుంచి మదిలో మెదిలిన సాహిత్య సృజన, రచనలు, సభలు, సమావేశాల ప్రవేశం అలవాటయి, అమెరికా చేరాక సాహిత్య వాతావరణం కోల్పోయిన వ్యధతో, సాహిత్యానికంటూ ఒక వేదిక ఉండాలని భావించి, ఆ లోటును పూడ్చుకొనేందుకు మదిలో మెదిలిన ఒక ఆలోచనతో, 30 మంది మిత్రుల సమాలోచనతో, మొదటిసారిగా వేమూరి వెంకటేశ్వరరావు గారి నివాసంలో, సెప్టెంబర్ 2012, 9వ తేదీన ఒక క్షణంలో డా. గీతామాధవి ఒడిలో పురుడుపోసుకున్నది ఈ పసిబిడ్డ, అదే "వీక్షణం" సాహితీ వేదిక.



ఆ పసికందు కన్నులు తెరచినది మొదలు అనేక మంది సాహితీ వేత్తలను వీక్షిస్తూ, పరిశీలిస్తూ, తనలోను, తన చుట్టూ ఉన్నవారిలోనూ సాహితీ స్ఫూర్తిని రగిలిస్తూ, ప్రోత్సహిస్తూ, ఒక లక్ష్యంతో, ప్రతీ నెలా రెండవ ఆదివారం, సమావేశాలను నిర్వహిస్తూ, బుడి బుడి అడుగుల ఆ పసికందు బాలారిష్టాలను అధిగమిస్తూ, వీక్షణం సమావేశాలు, సమీక్షలు, ఛానెల్

వీడియోలు అనే అంతరంగపు ఆలోచనలతో, స్థానిక పత్రికలు 'కౌముది, సుజనరంజని, సిరిమల్లె'ల సాక్షిగా, ఈ రోజున 12 వత్సరాల నవప్రౌఢగా మనముందు నిలుచున్నది. పుట్టిన బిడ్డ ఎదిగి, తన కళ్ళముందే తారాడుతూ, క్రమశిక్షణతో మసలుతున్నప్పుడు, ఆ బిడ్డను అక్కున చేర్చుకొని ఆదరించిన ఆత్మీయుల ఆత్మీయతను చూపినప్పుడు ఆ తల్లి ఆనందమునకు హద్దు ఉంటుందా?

అదే స్ఫూర్తితో 2012 జనవరి నుంచి అంతర్జాతీయ వేదిక ఆరంభమై, ఆ సాహితీ ప్రయాణం క్రొత్తపుంతలు తొక్కింది. పిల్ల పెంపకం తల్లి తండ్రులకు ఒక యజ్ఞం వంటిది. ఆ యజ్ఞం పరిపుష్టి కావడానికి ఎంతో సామగ్రి, ఎందరో ఋత్విక్కులు, వీక్షకులు అవసరం. అలాంటి వారందరిని ప్రోగుచేసి అందించే సహాయకులు అవసరం. ఆ సామగ్రే చక్కటి కవితలు అందిస్తున్న కవులు. ఆ ఋత్విక్కులే సమమావేశాలకు విచ్చేస్తున్న విశిష్ట అతిధులు. ఈ యజ్ఞాన్ని వీక్షిస్తున్న ప్రపంచ జనం. ఆ స్వచ్ఛమైన ఫలితాన్ని అందించే సమిధలు ఎందరో, ఎందరెందరో. వారందిరినీ స్మరించుకొంటూ, సన్మానించుకొంటూ, ఆ ఆనందాన్ని పంచుకొంటూ సాగింది సంస్థ వ్యవస్థాపకురాలయిన డా. గీతామాధవి ప్రసంగం.

ఆ యజ్ఞఫలాన్ని పదిమందికీ పంచేందుకా అన్నట్లు, వెలువడిన "వీక్షణం" సాహితీ గవాక్షం (12) పేరిట 35 మంది కవులు రచించిన విభిన్నకవితలతోను, వారి చిరుపరిచయాలతోను, గత 18 నెలల పురస్కార గ్రహీతల కవితలతో రూపుదిద్దుకొన్న కవిత్వ ప్రత్యేక సంచిక, మరియు 12 సంవత్సరాల సమావేశ మధురిమలతో, ఆ మధుర క్షణాలను స్పృశిస్తూ వాటి వివరాలతో అత్యంత సుందరంగా రూపొందించబడిన రెండు ప్రత్యేక సంచికలు. వాటిని ఆవిష్కరించారు భారతీయ సమాజం తరపున ముఖ్యఅతిధిగా విచ్చేసిన గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్.

బాల్యం నుండి నేటి ఈ సాహితీ ప్రస్థానం వరకు, డా.గీతామాధవి ప్రయాణాన్ని వివరిస్తూ, తమ ముప్పై ఏళ్ల పరిచయాన్ని జోడిస్తూ సాగాయి కందుకూరి శ్రీరాములు, వక్కలంక సీతారామారావు (వసీరా) గార్ల ఆత్మీయతా వచనాలు.

ఆ తదుపరి ఈ వీక్షణం సమావేశాల్లో నేటివరకు భాగస్వాములైన ఆత్మీయులు, అతిధులు, కవులు, తన కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ, ఈ సాహితీ ప్రయాణంలో సహకరిస్తూ, సకరించబోతూన్న వారు అందరూ తన కుటుంబ సభ్యులని ప్రకటించారు డా. గీతామాధవి. ఆ తదనంతరం గుండ్లపల్లి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యములో శ్రీసుధ కొలచన అద్భుత సమీక్షలతో, వేదికకు విచ్చేసిన కవులతో ప్రారంభం అయ్యింది కవి సమ్మేళనం. ఇందులో శ్రీయుతులు 1. కందుకూరి శ్రీరాములు -- ధైర్యం; 2. రామాయణం ప్రసాదరావు --

మేరాదేశ్ మహాన్; 3. కె.వి.ఎస్.గౌరీపతిశాస్త్రి --భారతమ్మా చెప్పమ్మా! ; 4. ఉప్పలపాటి వెంకట రత్నం --వీక్షణం; 5. ఘంటా మనోహర రెడ్డి -- ఘంటారావం; 6. జె.వి.కుమార్ చేపూరి -- ముందడుగు; 7. అవధానం అమృతవల్లి -- తన్నిలాగే ఉండనిస్తే చాలంటుంది; 8. లగిసెట్టి రాము -- వల్లించుకున్న వరద; 9. రత్నలక్ష్మి ఎస్. -- తేనెలొలుకు తెలుగుభాష ; 10.ఆచార్య అయ్యల సోమయాజుల ప్రసాద్ .. ప్రాణదాత ప్రాణాలు తీసిన నరరూప రాక్షసులు; 11.చీదెళ్ళ సీతాలక్ష్మి -- హృదయ కవాటాల వీక్షణం; 12.కందూర్ చంద్ర ప్రకాశ్ గుప్త -- తీపిజ్ఞాపకాలు చేదూనుభవాలు;13.అమీనాకలందర్ .. ప్రశ్నించగరా! 14.వీరరాఘవులు చిట్టాబత్తిన-- ; 15.రామక్రిష్ణచంద్రమౌళి .. వయ్యారి వగలాడి; 16.శోభ దేశ్ పాండే -- గుడ్లగూబ; 17.మోటూరి నారాయణరావు – ప్రజాహితకారులు–పోలీసులు; 18. డా. భోగెల ఉమామహేశ్వరరావు, (ఉమాకవి) – గిడుగు; 19. డా. కె గీతామాధవి – స్ఫూర్తి బావుటా; 19. డా. కోదాటి అరుణ – ప్రేమ; 20. మేడిశెట్టి యోగేశ్వర రావు – నా అమెరికా యాత్ర; 21. డాక్టర్ కందేపి రాణీప్రసాద్ – వైద్యుడు; 22. మోపినేని ఆది (కమర) – అసలు తెలిసేవరకు నిదురపోను; 23. డా. దేవులపల్లి పద్మజ – ఓ ప్రియుడి డైరీలో ఓ పేజీ; 24. మామిళ్ల లోకనాథం – రామభద్రోపహరణము పద్యాలు (2); 25. మల్కని విజయలక్ష్మి – మానవులకు విన్నపము; 26. గుండ్లపల్లి రాజేంద్ర ప్రసాద్ –నా నిత్యపయనాలు; 27. శ్రీసుధ కొలచన – అచ్చంగా తెలుగు రుచులు మొ.న కవులు పాల్గొని వారివారి శీర్షికలతో సమావేశాన్ని రక్తి కట్టించారు.

ఇండియా, అమెరికా దేశాల నుండి కవులు పాల్గొన్న ఈ అంతర్జాతీయ కవి సమ్మేళనంలో కందుకూరి శ్రీరాములు, డా||కె.గీత, వసీరా, కమర, శ్రీధర్ రెడ్డి బిల్లా, గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, డాక్టర్ మోటూరి నారాయణరావు, కందూర్ చంద్ర ప్రకాశ్ గుప్తా, డాక్టర్ దేవులపల్లి పద్మజ, శ్రీసుధ కొలచన, డా.చీదెళ్ళ సీతాలక్ష్మి , మేడిశెట్టి యోగేశ్వరరావు, మామిళ్ల లోకనాథం, మల్కని విజయలక్ష్మి , ఎస్. రత్నలక్ష్మి , అమృతవల్లి అవధానం, ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్, డా. కందేపి రాణీప్రసాద్, లగిశెట్టి రాము, కె వి యస్ గౌరీపతి శాస్త్రి (వీరవతి), చిట్టాబత్తిన వీరరాఘవులు, అమీనా కలందర్, ప్రసాదరావు రామాయణం, డా. అరుణ కోదాటి, గుర్రం మల్లేశం, మనోహర్ రెడ్డి గంటా, రామకృష్ణ చంద్రమౌళి, ఉప్పలపాటి వెంకట రత్నం,
డా. భోగెల. ఉమామహేశ్వరరావు (ఉమాకవి), శోభాదేశపాండే, జె.వి.కుమార్
చేపూరి మొ.న ఎందరో సాహిత్యాభిలాషులు విశేషంగా పాల్గొన్న ఈ వార్షికోత్సవ సందర్భంగా
వీక్షణం అధ్యక్షులు డా.కె.గీతామాధవి కవులకు, కవితల పోటీ విజేతలకు ప్రశంసాపత్రాల్ని అందజేశారు.

ఏ సంస్థ/బిడ్డ/వ్యక్తి ఎదుగుదలకైన క్రమశిక్షణ కలిగిన నడవడే ప్రధాన ఆయుధం. ఆ ఆయుధంతో ఎన్నో ఘనకార్యాలు సాధించవచ్చు. అవి పుష్కలంగా అందిపుచ్చుకొని డా. గీతామాధవి సాగిస్తున్న ఈ సాహితీ యజ్ఞం ఇంకా, ఇంకా ముందుకు సాగుతూ, వామనావతార ఘట్టంలో పోతనామాత్యులు నుడివినట్లు

"ఇంతింతై వటుఁడింతయై మరియుఁ దానింతై నభోవీధిపై
నంతై తోయద మండలాగ్రమున కల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రుని కంతయై ధ్రువుని పైనంతై మహర్వాటిపై
నంతై సత్య పదోన్నతుండగుచు బ్రహ్మాండాంత సంవర్ధియై"

అంతర్జాతీయ ప్రముఖుల గుర్తింపు పొంది, క్రొత్త, పాత తరం కవులను ప్రోత్సహిస్తూ, సాహితీ విశ్వాన్ని నిండుతూ గత పన్నెండేళ్లుగా "వీక్షణం" సాహితీ గవాక్షం అమెరికాలోని కాలిఫోర్నియా, బే ఏరియా లోనే కాక, గత రెండేళ్లుగా అంతర్జాతీయ అంతర్జాల సాహిత్య కార్యక్రమాలు జరుపుకుంటూ ప్రవాసాంధ్రుల తెలుగు భాషాభిమానాన్ని, సాహిత్యాభిలాషని ప్రపంచమంతా చాటుతున్నది.

ఈ సమావేశ వీడియోలు, ఫోటోలు, ప్రత్యేక సంచికలను, వీక్షణం 12 వ వార్షికోత్సవ సందర్భంగా "జీవన సాఫల్య పురస్కార" గ్రహీత డా.వేమూరి వేంకటేశ్వరరావు గారితో డా.కె.గీత గారి "తెలుగురచయిత" ఇంటర్వ్యూని ఇక్కడ ఇస్తున్న లింకులలో చూడండి. సంచికలను ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు.

12 వ వార్షికోత్సవ కార్యక్రమాల్ని యూట్యూబులో ఇక్కడ చూడవచ్చు:

1.ప్లెసంటోన్ , కాలిఫోర్నియాలో జరిగిన ప్రత్యక్ష సమావేశ వీడియో:-
https://www.youtube.com/live/xLRQ4ftuoMU?si=QD9UJMrWKCWEjCOT

2. ఆన్ లైన్  సమావేశ వీడియో:-

https://www.youtube.com/live/nCoC7yuqBxA?si=G1bNJZqOhgmGeQAX

ఫోటోలు ఇక్కడ చూడవచ్చు:

Vikshanam (In-person) 12th Annual Meet Photos at Pleasanton, California.

https://www.facebook.com/groups/390674171011053/permalink/8214735675271491/

Vikshanam(Online) 12th Annual Sahiti Meet Photos-

https://www.facebook.com/groups/390674171011053/permalink/8251257144952677/

ప్రత్యేక సంచికలు ఇక్కడ వీక్షించవచ్చు & డౌన్లోడ్ చేసుకోవచ్చు.

వీక్షణం-12 ప్రత్యేక కవితా విశేష సంచిక

వీక్షణం 12 సంవత్సరాల సమావేశాల విశేష సంచిక

వీక్షణం 12 వ వార్షికోత్సవ సందర్భంగా "జీవన సాఫల్య పురస్కార" గ్రహీత డా.వేమూరి వేంకటేశ్వరావు గారితో డా.కె.గీత గారి "తెలుగురచయిత" ఇంటర్వ్యూ ఇక్కడ వీక్షించవచ్చు.

https://youtu.be/3J7j5kI7nig?si=FXdHX6KyBZX4sG2d

-----------

Please see more Photos in the link below:

https://drive.google.com/drive/folders/1xgjGXNnnjoT6hXJB58CESAGCbN_LMpy6?usp=sharing ★★★